ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -116 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 13 ఆగస్టు 2026

## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

**అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది**

**జెన్‌జీలకు మోడీ పరోక్ష హెచ్చరికలు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని**మిగతా 2లో...**



# నేరాల రూపం మారింది.. పోలీసింగ్ మారాలి

## పోలీసులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

**నేర దర్యాప్తులో 'గోల్డెన్ అవర్' కీలకమని, ఆధారాల పరిరక్షణలో విఫలం కావొద్దని సూచన**

**రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశం**

**ఇక నుంచి ప్రతీ నెలా పోలీసుల పనితీరుపై పెర్ఫార్మెన్స్ రిపోర్టు విడుదల**

**పోలీసులకు పూర్తి స్వేచ్ఛ, గౌరవం పెంచేలా చర్యలు తీసుకుంటామని హామీ**



**అమరావతి,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** మారుతున్న కాలంతో పాటు నేరాల స్వరూపం, స్వభావం పూర్తిగా మారిపోయాయని, అందుకు అనుగుణంగా పోలీసింగ్ విధానాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నేరం జరిగిన వెంటనే తొలి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆ సమయంలో కీలక ఆధారాలు చేజారిపోకుండా చూడటమే నేర నియంత్రణలో మొదటి విజయమని ఆయన పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం నాడు సచివాలయం నుంచి రాష్ట్ర డీజీపీ మొదలుకొని క్షేత్రస్థాయిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వరకు సుమారు 1,650 మంది అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.**మిగతా 2లో...**

## రాజ్యసభను కుదిపేసిన లుంగీవాలా వివాదం

**తనను లుంగీవాలా అని పిలిచారంటూ బీజేపీ ఎంపీపై సీపీఎం ఎంపీ ఫిర్యాదు**

**ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని, బ్రిట్టాస్ అబద్ధం చెబుతున్నారని సుస్మితా దేవ్ ఖండన**

**ఒకరిపై మరొకరు హక్కుల ఉల్లంఘన నోటీసులు దాఖలు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** రాజ్యసభలో బుధవారం 'లుంగీవాలా' వివాదం తీవ్ర దుమారం రేపింది. తనను ఉద్దేశించి బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్ ఈ పదాన్ని ఉపయోగించారని కేరళకు చెందిన సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.సోమవారం నాడు సభలో తాను ఆదాయపు పన్ను సవరణ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న**మిగతా 2లో...**

## రూ.2.08 లక్షల కోట్ల విలువైన 25 ప్రాజెక్టులకు ఏకగ్రీవ ఆమోదం



2లో.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి గుడ్‌బై..

**చంద్రశేఖరన్ సంచలన నిర్ణయం..**

**2027 తర్వాత కొనసాగబోనని ప్రకటన**

**ప్రస్తుత పదవీకాలం 2027 ఫిబ్రవరి 20తో ముగింపు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పదవీకాలం ముగిసిన తర్వాత మరోసారి చైర్మన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు బుధవారం టాటా సన్స్ బోర్డుకు తన నిర్ణయాన్ని తెలియజేశారు. ఆయన ప్రస్తుత పదవీకాలం 2027 ఫిబ్రవరి 20న ముగియనుంది. అంటే అప్పటివరకు చైర్మన్‌గా కొనసాగుతారు. ఆగస్టు 18న జరగనున్న కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. **2లో...**



## ఉప్పాడ తీరానికి రక్షణ

**పవన్ సమక్షంలో మద్రాస్ ఐఐటీతో ఒప్పందం**

**అమరావతి,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న సముద్ర కోత సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. తీవ్రమైన కోత కారణంగా దెబ్బతింటున్న ఈ తీరాన్ని పరిరక్షించేందుకు ప్రతిష్ఠాత్మక ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**మిగతా 2లో...**

## నాణేనికి మరో వైపు చూపిస్తా

**ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు.. : జగన్**

**ఆగస్టు 17 నుంచి ఏపీ శాసనసభ సమావేశాలు-పార్టీ ప్రజాప్రతినిధులకు జగన్ దిశానిర్దేశం**

**శాసనమండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీలకు సూచన**

**ప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళతానన్న జగన్**



**అమరావతి,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తమ గొంతు నొక్కేందుకే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపించారు. శాసనసభను దాదాపు రెండేళ్లుగా బహిష్కరిస్తున్నప్పటికీ, శాసనమండలి వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పార్టీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో బుధవారం నాడు ఆయన పార్టీ శాసనసభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**మిగతా 2లో...**

# ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

**సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది**

**అసెంబ్లీకి రాని ఎమ్మెల్యలే అనర్హతను పరిశీలిస్తున్నాం**

**అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు**

**ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి**



**అమరావతి,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యాబలం ఉంటేనే దక్కుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. అది కోరుకుంటే వచ్చేది కాదని అన్నారు. పరోక్షంగా వైసిపి డిమాండ్‌పై స్పీకర్ స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సాయంత్రం**మిగతా 2లో...**

## నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

**రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా**

**కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి**

**అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి**

**వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్**



2లో.



## గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

**గోదావరి జలాల వినియోగంపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు**

**ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి నీటిని లిఫ్ట్ చేయాలని సీఎం ఆదేశం**

**కాళేశ్వరం బ్యారేజీల భద్రతపై ఎన్డీఎస్‌ఏ సూచనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం**

**హైదరాబాద్ ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** గోదావరి నదీ జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీటి ఎత్తిపోతల (లిఫ్ట్) ప్రక్రియను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నీటిపారుదల శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.**మిగతా 2లో...**

# నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

**రాజన్నసిరిసిల్ల,,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :**
సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది. ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ది పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు..మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడస్తూ చెప్తుంటే మనస్సున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు? లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటమోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయంచేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా. వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

# ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

**మొదటిపేజీ తరువాయి**
పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను.. ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. సభకు రానివాళు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధారణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అయ్యన్న తెలిపారు. ఆరు నెలలుగా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం వివిధ స్థాయిలో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లామని.. తమకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో వేచి చూస్తున్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాని సభ్యులకు కొత్త ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఫ్లాట్స్ కేటాయించాలా. అని ప్రశ్నించారు. ఈ విషయంపైనా ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటా మని తెలిపారు. ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపు జీఏడీపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒకే లిఫ్ట్ ఉన్నందున పెద్ద వయస్సు ఉన్న వారు కింది అంతస్తులు కోరుకునేవారని ప్రస్తావించారు. అమరావతిలో మాత్రం ఎక్కువ లిఫ్టులు అందుబాటులో ఉండటం, వెంటిలేషన్, కాలుష్యం తక్కువ తదితర కారణాలతో పెద్ద వయస్సు ఎమ్మెల్యేలు పై అంతస్తులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

**మొదటిపేజీ తరువాయి**
చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం దిల్లీలో జరిగింది.

# ఉప్పాడ తీరానికి రక్షణ

**మొదటిపేజీ తరువాయి**
సమక్షంలో బుధవారం మంగళగిరిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ప్రాజెక్టు కింద రూ.323 కోట్ల వ్యయంతో ఉప్పాడ తీరంలో రక్షణ గోడ నిర్మించనున్నారు. కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ నిధి (ఎన్డీఎంఎఫ్) ఆమోదంతో చేపట్టనున్న ఈ పనులకు ఐఐటీ మద్రాస్ సాంకేతిక సారథ్యం వహించనుంది. రక్షణ గోడకు అవసరమైన డిజైన్, సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) రూపకల్పనతో పాటు, నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను కూడా ఐఐటీ నిపుణులే చూడనున్నారు.
ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) నోడల్ ఏజెన్సీగా, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా వ్యవహరించనున్నాయి. తీర కోత తీవ్రత, సముద్రపు నీటి ప్రవాహాలు, అలల ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, ఉప్పాడ తీరానికి అత్యంత అనువైన, పటిష్ఠమైన రక్షణ చర్యలను ఐఐటీ బృందం సూచించనుంది. ఈ ఒప్పందంతో ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రక్రియ పూర్తయినందున, వచ్చే నవంబర్ నుంచి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలు, మత్స్యకారుల రక్షణకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఐఐటీ మద్రాస్ ఓషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఎ.సన్నాసిరాజ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖతీబ్ కౌసర్ బానో, ఏపీ మారిటైమ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ జి.వి.రాఘవరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజ్యసభను కుదిపేసిన లుంగీవాలా వివాదం

**మొదటిపేజీ తరువాయి**
సమయంలో, పంచె కట్టుకుని ఉన్న తనను చూసి వెనుక సీటులో కూర్చున్న సుస్మితా దేవ్ పదేపదే 'లుంగీవాలా' అని సంబోధించారని బ్రిట్టాస్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇది దక్షిణాది సంస్కృతిని, మలయాళీలను అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గర్వించదగ్గ భారతీయుడినని, దక్షిణాది వాడినని పేర్కొంటూ, ఈ వ్యాఖ్యలపై సుస్మితా దేవ్‌పై హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ ఆరోపణలను సుస్మితా దేవ్ తీవ్రంగా ఖండించారు. తాను అసోంకు చెందిన బెంగాలీనని, వివిధ రాష్ట్రాల వస్త్రధారణ పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. బ్రిట్టాస్ అసత్యాలు చెబుతున్నారని, ఏ విచారణలోనైనా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, మతపరమైన గుర్తింపులపై బ్రిట్టాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై ఆమె కూడా ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు. ఈ వివాదంపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కొందరు ఎంపీలు పార్లమెంట్ వెలుపల పంచెకట్టుతో నిరసన తెలిపారు. సభా నాయకుడు జె.పి. నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుని, సభా మర్యాదలను కాపాడాలని సభ్యులను కోరారు. సభ్యులు ఒకరి సాంస్కృతిక సంప్రదాయాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయవద్దని సూచించిన చైర్మన్, ఇరుపక్షాలను తన ఛాంబర్‌కు పిలిచి సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు. ప్రస్తుతం ఇరుపక్షాలు అందజేసిన హక్కుల ఉల్లంఘన నోటీసులు చైర్మన్ పరిశీలనలో ఉన్నాయి

## గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**
ఈ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సిఫార్సుల మేరకు ప్రస్తుతం సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో నీటిని నిల్వ చేయడం లేదని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలలో కొన్ని లోపాలను గుర్తించినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించగా, ఈ అంశంపై తక్షణమే ఎన్డీఎస్ఏను సంప్రదించాలని సీఎం సూచించారు. దేవాదుల ప్రాజెక్టులో తొమ్మిది పంపుల ద్వారా నీటిని లిఫ్ట్ చేయడం కీలకమని, అక్కడ ఎదురవుతున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.
వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముంపునకు గురయ్యే గ్రామాలు, పెండింగ్ పరిహారం, పునరావాస ప్యాకేజీలపై క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికలు అందజేయాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన పరిహారం చెల్లిస్తేనే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టులను నింపడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు.
గట్టు, గుడెందొడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపుపై తగిన అధ్యయనం చేయాలని, గుడెందొడ్డి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టాటా సన్స్ చైర్మన్ పదవికి గుడ్‌బై..

**మొదటిపేజీ తరువాయి**
చంద్రశేఖరన్ మరో ఐదేళ్ల పదవీకాలానికి కొనసాగింపుపై గతంలో ప్రతిపాదన వచ్చింది. సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌లు ఏకగ్రీవంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించాలని సిఫార్సు చేశాయి. టాటా సన్స్ నామినేషన్, రెమ్యునరేషన్ కమిటీ, బోర్డు కూడా ఈ ప్రతిపాదనను సిఫార్సు చేశాయి. అయితే 2026 ఫిబ్రవరి 24న జరిగిన బోర్డు సమావేశంలో ఓ సభ్యుడు ఈ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వలేదు. ఏకాభిప్రాయం లేకపోవడంతో తాను నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు చంద్రశేఖరన్ తెలిపారు. ఆ సమావేశానికి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు దీనిపై నిర్ణయం రాలేదని చెప్పారు.
టాటా షేర్లలో అమ్మకాలుచంద్రశేఖరన్ రాజీనామా వార్త వెలువడటంతో టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. టీసీఎస్ షేరు 4.1 శాతం వరకు పడిపోయింది. టాటా మోటార్స్ 2.8 శాతం క్షీణించింది. గ్రూప్‌లోని కొన్ని షేర్లు 4 శాతం వరకు నష్టపోయాయి.

# నేరాల రూపం మారింది.. పోలీసింగ్ మారాలి

**మొదటిపేజీ తరువాయి**
రాష్ట్ర చరిత్రలో డీజీపీ నుంచి ఎస్‌హెచ్‌ఓ స్థాయి వరకు ఒకేసారి ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీసుల కీర్తి దేశవ్యాప్తంగా మార్మోగాలని, అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**పోలీసులకు పూర్తి స్వేచ్ఛ, గౌరవం**
ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నా, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా శాంతిభద్రతలు అత్యంత కీలకమని చంద్రబాబు అన్నారు. "రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసు విభాగం ఒక గర్వకారణం. ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా మీరంతా వ్యవహరించాలి. ఇన్విజిబుల్ పోలీస్, విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలి" అని ఆయన సూచించారు.
2019-24 మధ్య పాలకులు గంజాయి, కల్తీ మద్యాన్ని రాష్ట్రానికి పెను సమస్యగా మార్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని, వారి గౌరవం పెరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 14,770 ప్రభుత్వ సీసీ కెమెరాలతో పాటు, ప్రైవేటు వ్యక్తుల కెమెరాలను కలిపి మొత్తం లక్ష కెమెరాలను నేర నియంత్రణ కోసం అనుసంధానించామని తెలిపారు. ఫేస్ రికగ్నిషన్, డీఎన్‌ఏ డిటెక్షన్ వంటి ఆధునిక టెక్నాలజీతో నేరాలను వేగంగా ఛేదిస్తున్నామని అన్నారు.

**వివేకా కేసులో అది కాస్ట్ లీ మిస్టేక్**
రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. "పరామర్శల పేరుతో రోడ్లపై విన్యాసాలు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్రహీంపట్నంలో మోటార్ సైకిల్ విన్యాసాలు, విశాఖలో మూడు గంటల పాటు రోడ్లు దిగ్బంధించడం వంటివి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయి. ప్రస్తుతం రోడ్లపై వీరంగం సృష్టిస్తున్న వారిలో 94 శాతం మంది ఒకే పార్టీకి చెందిన వారు. ఏ పార్టీకి కూడా చట్టాన్ని ఉల్లంఘించే లైసెన్స్ లేదు" అని చంద్రబాబు హెచ్చరించారు.
వివేకానందరెడ్డి హత్య కేసులో ఆధారాలను చెరిపేసే ప్రయత్నం జరగడం పోలీసుల వైపు నుంచి జరిగిన అత్యంత ఖరీదైన తప్పిదం (కాస్ట్ లీ మిస్టేక్) అని అన్నారు. నేరం జరిగిన ప్రాంతాన్ని సంరక్షించడంలో వైఫల్యం ఎంతటి నష్టాన్ని కలిగిస్తుందో ఈ ఘటనే నిదర్శనమని, నేరస్తుల పట్ల ఉదాసీనత వద్దని స్పష్టం చేశారు.

**ఇకపై నెలవారీ పెర్ఫార్మెన్స్ రిపోర్ట్**
శాంతిభద్రతల విషయంలో ఏపీని దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా నిలపాలన్నదే తన లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఇకపై ప్రతీ నెలా పోలీసు శాఖ పనితీరుపై ఒక పెర్ఫార్మెన్స్ రిపోర్టును విడుదల చేయాలని ఆదేశించారు. దీని ద్వారా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని, సక్సెస్ స్టోరీలను ప్రజలకు వివరించవచ్చని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పూర్తిస్థాయిలో అమలు కావాలని, అదే సమయంలో సంఘ విద్రోహ శక్తులకు పోలీసులంటే భయం కలగాలని సూచించారు. మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం కొనసాగుతుందని, 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి ప్రచారాలతో గంజాయి, మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, ప్రమాదాల నివారణకు రోడ్ ఇంజనీరింగ్, హాట్‌స్పాట్‌ల ఆడిట్‌పై దృష్టి సారించాలని కోరారు.
ఈ సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, శాంతి భద్రతల అదనపు డీజీ ఎన్. మధుసూధన రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1200 పోలీస్ స్టేషన్ల నుంచి శాంతిభద్రతలు, ట్రాఫిక్, జీఆర్పీ సహా వివిధ విభాగాల అధికారులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

# నాణేనికి మరో వైపు చూపిస్తా

**మొదటిపేజీ తరువాయి**
ప్రధాన పార్టీ అయిన వైసీపీకి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం ఇష్టపడటం లేదని, అందుకే ప్రజా సమస్యలను మీడియా ద్వారానే ప్రజల దృష్టికి తీసుకెళ్లి నాణేనికి మరోవైపు చూపిస్తానని స్పష్టం చేశారు.
శాసనమండలిలో వైసీపీకి ఉన్న బలాన్ని ఉపయోగించుకుని ప్రజావాణిని బలంగా వినిపించాలని జగన్ సూచించారు. "గత 74 రోజులుగా డీఎస్సీ కుంభకోణంపై 10 రకాల నిరసనలు చేపట్టాం. పేపర్ లీకేజీ, ఔట్‌సోర్సింగ్ కుంభకోణాలు, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పు వంటి అంశాలను ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రమేయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశాం" అని జగన్ వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలకు సంబంధించి 13 త్రైమాసికాల బకాయిలు పేరుకుపోయాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ అన్నారు. సుమారు రూ. 9,100 కోట్లు, రూ. 3,300 కోట్ల బకాయిలు ఉండగా, ప్రభుత్వం కేవలం రూ. 2,900 కోట్లు విడుదల చేసిందని విమర్శించారు. ఈ అంశాన్ని మండలిలో లేవనెత్తి చర్చకు పట్టుబట్టాలని ఎమ్మెల్సీలకు సూచించారు.రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, పంటలకు నీరందడం లేదని, ఉచిత పంటల బీమా నిలిపివేయడంతో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ ప్రాజెక్టుల పేరుతో ప్రైవేటు సంస్థలకు రాయితీలు కల్పిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని, ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణను గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. దిశ చట్టం రద్దు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన బీసీ నేతలు చింతడ రవి, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించడం వంటి అంశాలను సభలో ప్రస్తావించాలని ఆయన ఆదేశించారు. జూనియర్ డాక్టర్ల సమ్మె, ఉద్యోగులు, మహిళలు, యువతలో ఉన్న అసంతృప్తిని కూడా మండలిలో ఎత్తిచూపాలని, పూర్తి ఆధారాలతో సభకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### జైల్లో విరూపాక్షిని పరామర్శించనున్న జగన్

వైసీపీ అధినేత జగన్ కర్నూలు జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల అరెస్ట్ అయి రిమాండ్ లో ఉన్న ఆలూరు మాజీ ఎమ్మెల్యే విరూపాక్షి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు, వారికి అండగా నిలిచేందుకు జగన్ ఈ పర్యటన చేపడుతున్నారు.

# చంద్రబాబు అధ్యక్షతన 20వ ఎస్ఐపీబీ సమావేశం...

**అమరావతి,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో భారీ పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదముద్ర లభించింది. పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడులకు బోర్డు ఏకగ్రీవంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 21,627 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.



**20వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల పూర్తి వివరాలు::**

1. ఓకెయిర్ గ్రీన్ ఫ్యూయెల్స్: కర్నూలు జిల్లా, రూ.616 కోట్లు, 130 ఉద్యోగాలు
2. జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్: కర్నూలు జిల్లా, రూ.1533 కోట్లు, 250 ఉద్యోగాలు
3. ఎఫ్ పీఈఎల్ రవ్వేద పవర్: విజయనగరం జిల్లా, రూ.480 కోట్లు, 275 ఉద్యోగాలు
4. వారీ క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్: కాకినాడ జిల్లా, రూ.15,000 కోట్లు, 1500 ఉద్యోగాలు
5. ఆరాధ్యా బయోగ్యాస్: కర్నూలు జిల్లా, రూ.143.47 కోట్లు, 595 ఉద్యోగాలు
6. ఉషోదయా బయోగ్యాస్: నెల్లూరు జిల్లా, రూ.143.47 కోట్లు, 595 ఉద్యోగాలు
7. డేటా సెంటర్ హోల్డింగ్స్ ఇండియా: విశాఖపట్నం, రూ.58,743 కోట్లు, 1250 ఉద్యోగాలు
8. మునోథ్ లీథియం బ్యాటరీ లిమిటెడ్: తిరుపతి జిల్లా, రూ.500 కోట్లు, 240 ఉద్యోగాలు
9. ఏఐఎల్ డిక్సన్ ఇండియా లిమిటెడ్: కడప జిల్లా (కొప్పర్తి), రూ.450 కోట్లు, 7000 ఉద్యోగాలు
10. రెన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్: అనకాపల్లి జిల్లా, రూ.85,200 కోట్లు, 1880 ఉద్యోగాలు
11. ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్: విశాఖ జిల్లా, రూ.31,387 కోట్లు, 1000 ఉద్యోగాలు
12. సీఆర్ఆర్ హాస్పిటాలిటీ ఎల్ఎల్‌పీ: తిరుపతి జిల్లా, రూ.192.02 కోట్లు, 200 ఉద్యోగాలు
13. ఆర్కే 2 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: తిరుపతి జిల్లా, రూ.150 కోట్లు, 150 ఉద్యోగాలు
14. సన్ రైజ్ హోటల్స్ ఇండియా లిమిటెడ్: కాకినాడ జిల్లా, రూ.54 కోట్లు, 75 ఉద్యోగాలు
15. జెఎస్పీ హోటల్స్, రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ: కృష్ణా జిల్లా, రూ.63.79 కోట్లు, 100 ఉద్యోగాలు
16. పావులూరి హోటల్స్: తిరుపతి జిల్లా, రూ.58.74 కోట్లు, 150 ఉద్యోగాలు
17. అగస్త్యా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్: కర్నూలు జిల్లా, రూ.7799.96 కోట్లు, 1000 ఉద్యోగాలు
18. అక్షత్ గ్రీన్ టెక్ లిమిటెడ్: విశాఖపట్నం జిల్లా, రూ.1600 కోట్లు, 750 ఉద్యోగాలు
19. కోరమాండల్ ఇంటర్నేషనల్: శ్రీకాకుళం జిల్లా (మూలపేట), రూ.2125 కోట్లు, 400 ఉద్యోగాలు
20. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్: చిత్తూరు జిల్లా (కుప్పం), రూ.880 కోట్లు, 447 ఉద్యోగాలు
21. ఎస్ట్రేలా లాజిస్టిక్స్: విశాఖపట్నం జిల్లా, రూ.90 కోట్లు, 100 ఉద్యోగాలు
22. గణేష్ సాయి మౌనిష స్టీల్ వైర్స్: విజయనగరం జిల్లా, రూ.66 కోట్లు, 120 ఉద్యోగాలు
23. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: నెల్లూరు జిల్లా (మనుబోలు), రూ.500 కోట్లు, 2000 ఉద్యోగాలు
24. జయాదిత్యా ఆగ్రో లిమిటెడ్: కర్నూలు జిల్లా, రూ.300 కోట్లు, 350 ఉద్యోగాలు
25. ప్రిసొల్ ఆగ్రో ఇండస్ట్రీస్: నెల్లూరు జిల్లా, రూ.330.71 కోట్లు, 1110 ఉద్యోగాలు

రిపబ్లిక్

గురువారం 13 ఆగస్టు 2026

# విద్యుత్ తీగ తగిలి రైతు మృతి

**బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి..**

**కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**

**ఏఐకేఎంఎస్ డిమాండ్**



**గుంతకల్లు క్రైమ్, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్):**మండలంలోని కసాపురం గ్రామంలో పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతు బి. అంజనేయులు (59) విద్యుత్ తీగ తగిలి బుధవారం ఉదయం 7గంటలకు మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్ చేసింది. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన సమయంలో పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగ తగలడంతో అంజనేయులు ప్రాణాలు కోల్పోయినట్లు సంఘం నాయకులు తెలిపారు. రైతు మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని, రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి ఈ ఘటన తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన రైతు ఆంజనేయులుకు భార్య నాగలక్ష్మి, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారని తెలిపారు.

**ప్రమాదకరంగా ఉన్న వాటిని వెంటనే సరిచేయాలి**

విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలాల మీదుగా వెళ్తున్న విద్యుత్ తీగలు, స్తంభాల పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న వాటిని వెంటనే సరిచేయాలని కోరారు. రైతుల ప్రాణాలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం, విద్యుత్ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మృతి చెందిన రైతు అంజనేయులు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బాధిత కుటుంబంలో ఒకరికి విద్యుత్ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. రైతు పొలంలోకి వెళ్లి తిరిగి ఇంటికి రాని పరిస్థితి అత్యంత విషాదకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి లోపాలను వెంటనే సరిచేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టీ. రామాంజనేయులు, మండల కార్యదర్శి జక్కన తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి

**100మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ**

**అందరిలో దేశభక్తి జాతీయ భావం పెరగాలి**

**DSP శ్రీనివాసరావు**




**ఆళ్లగడ్డ ఆగష్టు 12 రిపబ్లిక్ న్యూస్**

భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పూర్తి చేసుకుని 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గణంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మన భారత దేశ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గౌరవనీయ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఘర్ ఘర్ తిరంగా ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమశీ సందర్భంగా ఈనెల 13,14, 15 తేదీలలో ప్రతి ఒక్క ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని ప్రజలందరిని కోరుకుంటూఆళ్లగడ్డ పట్టణంలో పోలీస్ మరియు రేవున్యూ అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆళ్లగడ్డ డిఎస్పి సార్ శ్రీనివాసరావు, హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ లో టౌన్ సి ఐ. నాగరాజారావు, ఎస్ ఐ పీరయ్య, ఏ ఎస్ ఐ శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండా తో ర్యాలీగా ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు భారత్ మాతాకీ జై వందేమాతరం హర్ ఘర్ తిరంగా ఇంటింటా జాతీయ జెండాఎగరాలి భారత్ మాతా కి జై, జై భారత్ అంటూ స్వాతంత్ర సమరయోధులకు పేరుపేరునా జేజేలు పలుకుతూ నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి భారత్ మాత చిత్రపటానికి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు అర్పించినారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసరావు సార్ సందేశానిస్తూ 200 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలన బానిస సంకెళ్ల నుండి ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడిగిడుతున్న శుభ సందర్భంగా ప్రతి ఇంట 13, 14,15 వ తేదీలలో జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటి చెప్పాలి అందరిలో జాతీయ భావం దేశభక్తి పెంపొందించుకొని మన దేశ స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులు వారిలో కూడా దేశభక్తి నిర్మాణం కావలెనని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ సి ఐ నాగరాజు రావు సార్ మాట్లాడుతూ దేశ ఐక్యతకు ప్రతీకైనా జాతీయ జెండాను గౌరవించాలని విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులకు చెప్పి ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మన దేశ ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా అంటే ఇంటింటా జాతీయ జెండా పిలుపు మేరకు ఈనెల 15వ తేదీన 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని 13, 14, 15,తేదీలలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రజలందరూ తమ ఇంటి మీద జాతీయ జెండాను ఎదురవేయాలని సూచిస్తూ మన తెలుగు తేజం పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండ స్వాతంత్ర్య పోరాటంలో అందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని ఈ జాతీయ జెండాను మన దేశ సమగ్రతకు సార్వభౌమత్వానికి ప్రతిబింబం ఈ జాతీయ జెండా అని భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వం ఇక్కడ అనేక కులాలు, మతాలు, విభిన్న వేష భాషలు ఆచార సంప్రదాయాలు ఉన్నాయి జాతీయ ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి వాటికి అన్నిటికి వేరువేరు జెండాలు ఉన్నాయి కానీ అందర్నీ కలిపి సెల్యూట్ చేసే ఏకైక జెండా మన జాతీయ జెండా త్రివర్ణ పతాకం అని అందుకే ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురావేయాలని కోరారు ఈ కార్యక్రమం లో అపుస్మా కోశాధికారి చంద్రశేఖర్, విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు,ఐ డి ఎస్ స్కూల్ విద్యార్థులు, కే పి జి హైస్కూల్ విద్యార్థులు, ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు, శ్రీ రాఘవేంద్ర హైస్కూల్ విద్యార్థులు శ్రీ అరునోదయ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్‌తో సత్తా..

## ప్రయోగాల్లోనూ దూకుడు -ప్రధానోపాధ్యాయురాలు ఎస్. నవీదా

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 12,(రిపబ్లిక్ న్యూస్):**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్2కు చెందిన విద్యార్థి లోక సాయి విద్యా ప్రతిభతో పాటు శాస్త్రీయ ఆలోచనల్లోనూ సత్తా చాటుతున్నాడు. ఇటీవల ప్రకటించిన 2025 నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు.



**ఆలోచనలకు పదును పెడుతూ వివిధ ప్రయోగాలు**

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. నవీదా, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి లోక సాయిని అభినందించారు. చదువులో ప్రతిభ చూపుతూనే సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తిని పెంచుకుంటున్న లోక సాయి పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్)ను సద్వినియోగం చేసుకుంటున్నాడు. తరచూ వినూత్న ఆలోచనలకు పదును పెడుతూ వివిధ ప్రయోగాలు, పరిశోధనలు చేపడుతున్నాడు. పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా వాటిని ప్రయోగాత్మకంగా అన్వయించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో రూపొందించిన పలు ప్రాజెక్టులు ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నాయి. సృజనాత్మక ఆలోచన, సమస్యకు పరిష్కారం కనుగొనే తపన, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే నైపుణ్యంతో లోక సాయి ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు.

**శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం ప్రతిభకు నిదర్శనం**

తన ప్రాజెక్టులు, ప్రయోగాల ద్వారా 'యంగ్ సైంటిస్ట్'గా ప్రశంసలు అందుకుంటున్నాడు. చిన్న వయసులోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం, కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి చూపడం అతడి ప్రతిభకు నిదర్శనమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇటీవల లోక సాయి రూపొందించిన ప్రత్యేక పరికరం పాఠశాలలో అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకేసారి పలువురు విద్యార్థుల ఎత్తు, బరువును తెలుసుకునే విధంగా పరికరాన్ని రూపొందించాడు. విద్యార్థుల వివరాలను సులభంగా నమోదు చేసుకునేలా రూపొందించిన ఈ పరికరం అతడి ఆలోచనా సామర్థ్యాన్ని చాటిచెప్పింది. విద్యార్థులకు ఉపయోగపడే అంశాలను గుర్తించి వాటికి సాంకేతిక పరిష్కారాలను రూపొందించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ఉపాధ్యాయులు తెలిపారు.



**భవిష్యత్తులో శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించే అవకాశం**

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధించడం ఒకవైపు.. వినూత్న ప్రయోగాలతో ఆకట్టుకోవడం మరోవైపు లోక సాయి ప్రతిభకు అద్దం పడుతోంది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏటీఎల్ వంటి వేదికలు ఎంతో దోహదపడుతున్నాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.

లోక సాయి సాధించిన విజయంతో పాఠశాలలో ఆనంద వాతావరణం నెలకొంది. చదువుతో పాటు ప్రయోగాలు, పరిశోధనలపై ఆసక్తి పెంచుకుంటూ ముందుకు సాగుతున్న లోక సాయి మరిన్ని విజయాలు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు ఎస్. నవీదా, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఆకాంక్షించారు. విద్యార్థి ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడైతే మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# అస్క్ అఖిల కార్యక్రమం ప్రారంభం

**విద్యార్థులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖాముఖి.**



**ఆళ్లగడ్డ ఆగష్టు 12 రిపబ్లిక్ న్యూస్**




యూత్ డే సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని టీఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ఆస్క్ అఖిల" కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను నేరుగా ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యంగా విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానాలు ఇచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తి అని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. విద్యతో పాటు నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె తెలిపారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను, సమస్యలను స్వేచ్ఛగా ఎమ్మెల్యేతో పంచుకోవడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. యువతతో నేరుగా మాట్లాడి వారి ఆలోచనలు తెలుసుకోవడం, వారి భవిష్యత్తుకు అవసరమైన సహకారం అందించడం లక్ష్యంగా "అస్క్ అఖిల" కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

# ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు.





**ఆళ్లగడ్డ ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని పడకండ్ల గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి అర్చకులు పంచామృత అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి టెంకాయలు కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన సందర్భంగా భక్తులు కేక్ కట్ చేశారు. అనంతరం పూజలలో పాల్గొన్న భక్తులకు ఈ చౌడేశ్వరి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిలక సురేంద్ర, కురిసేటి మధుబాబు, గద్దె రామసుబ్బయ్య, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఆల్మండ్ తోటల పరిశీలన..

**సాగు, దిగుబడి, మార్కెటింగ్‌పై ఆరా- అమెరికా పర్యటనలో ఎమ్మెల్యే పరిటాల సునీత**





**అనంతపురం / రాప్తాడు, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్):**నిత్యం ప్రజాక్షేత్రంలో అభివృద్ధి, రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉండే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు వ్యవసాయంపై ఉన్న మక్కువ ఏమాత్రం తగ్గలేదు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా అమెరికా వెళ్లిన ఆమె అక్కడ కూడా వ్యవసాయ విధానాలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపారు.

**ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయ విధానాలు:**కాలిఫోర్నియాలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పంటల సాగు విధానం, దిగుబడి, నిర్వహణ, మార్కెటింగ్ తదితర అంశాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. భారతదేశంలో ఎమర్జెన్సీ సమయంలో పంజాబ్ నుంచి వలస వెళ్లిన సిక్కులు కాలిఫోర్నియాలో స్థిరపడగా, అక్కడ ఓ సిక్కు రైతు 175 ఎకరాల్లో సాగు చేస్తున్న ఆల్మండ్ (బాదం) తోటను ఎమ్మెల్యే పరిశీలించారు. బాదం సాగు చేపట్టి ఎనిమిదేళ్లు అవుతోందని, ఎకరానికి సుమారు 150 మొక్కలు నాటుతున్నామని రైతు వివరించారు. ఎకరానికి సుమారు 1.6 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. కాలిఫోర్నియాలో ఒక్కో రైతు 100 ఎకరాల నుంచి 3 వేల ఎకరాల వరకు విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తున్నారని ఆమెకు వివరించారు. పంటల నిర్వహణతో పాటు కోత విధానాన్ని కూడా ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. ఆల్మండ్ పంట కోతను పూర్తిగా యంత్రాల సహాయంతో నిర్వహిస్తున్నట్లు రైతులు వివరించారు. అమెరికాలో వ్యవసాయ విధానాలు అత్యంత సాంకేతికంగా, ఆధునిక పద్ధతుల్లో కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ముఖ్యంగా పంటల ఉత్పత్తి, యాంత్రీకరణ, మార్కెటింగ్ విధానాల్లో అక్కడి రైతుల నుంచి తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన మార్కెటింగ్ వ్యవస్థ అందితే వ్యవసాయ రంగంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు.

# TDP నుండి YCP లోకి చేరిక





**ఆళ్లగడ్డ ఆగష్టు 12 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ తాలూకా చాగలమర్రి మండలంగొడిగనూరు గ్రామానికి చెందిన పోలికల పెద్దిరెడ్డి, లింగారెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, చిన్న రామిరెడ్డి మరియు 15 కుటుంబాలు స్వచ్ఛందంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై ఉక్కుపాదం

### కండేరి మున్సిపల్ క్వార్టర్స్‌లో 11 సెంట్ల స్థలంలో ఆక్రమణల తొలగింపు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
నగరంలోని మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. మున్సిపల్ ఆస్తులను పరిరక్షించడంతో పాటు ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని తెలిపారు.కండేరి మున్సిపల్ క్వార్టర్స్‌లో ఆక్రమణకు గురైన 11 సెంట్ల మున్సిపల్ స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆక్రమణలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. దీంతో 12 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం అక్కడి ఆక్రమణలను తొలగించింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మున్సిపల్ స్థలాలు, ఆస్తులను గుర్తించి వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా, ఇతర అవసరాలకు వినియోగించినా నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.అనంతరం 19వ వార్డు రాంప్రియ నగర్‌లో ఆక్రమణలు, రహదారికి సంబంధించిన పీజీఆర్ఎస్ ఫిర్యాదును కమిషనర్ పరిశీలించారు. ప్రధాన రహదారుల్లో పలుచోట్ల నిలిచిన వర్షపు నీటిని తొలగించేలా చర్యలు చేపట్టించారు. ఏపీఎచ్‌బీ కాలనీలో విద్యుత్ దీపాల సమస్యను, కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దివాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# వైద్య సేవలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

### డాక్టర్ కొండయ్య భౌతికకాయానికి అనంత నివాళి



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 12,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని కేకే నర్సింగ్‌హోమ్ అధినేత, ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ కొండయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డా.కొండయ్య భౌతికకాయాన్ని సందర్శించిన ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డా. కొండయ్య మృతి వైద్యరంగానికి, అనంతపురం నగర ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సేవా మార్గంగా భావించి ఎంతోకాలంగా ప్రజలకు వైద్యసేవలు అందించిన డా. కొండయ్య ఎంతోమంది రోగుల జీవితాల్లో నమ్మకాన్ని నింపారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తుచేశారు. నగరంలో వైద్యరంగ అభివృద్ధికి తనదైన సేవలందించిన ఆయనను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిని ఆశ్రయించిన వారికి వైద్యం అందించడంతోపాటు ఆప్యాయత, భరోసాతో ధైర్యం చెప్పే వైద్యుడిగా డాక్టర్ కొండయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆయన ఆకస్మిక మృతి కుటుంబ సభ్యులతో పాటు వైద్య సహచరులు, అభిమానులు, రోగులు, నగర ప్రజలను విషాదంలోకి నెట్టిందన్నారు. డాక్టర్ కొండయ్య కుటుంబానికి ఈ కష్ట సమయంలో మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండయ్య కుటుంబ సభ్యులు, వైద్యులు, బంధువులు, సన్నిహితులు, అభిమానులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# డీఎస్సీ-2025పై అనుమానాలుంటే బహిరంగ చర్చకు సిద్ధం

### పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయి: కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ-2025 పరీక్షలు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా జరిగాయని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ పరిశీలకుడు వడ్డే వెంకట్ స్పష్టం చేశారు.మంగళవారం గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణపై ఎవరికైనా అనుమానాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని గతంలో చనుగొండ్ల గ్రామంలో తాము సవాల్ చేసినప్పటికీ, ఒక రోజు గడిచినా విపక్షాల నుంచి ఎవరూ ముందుకు రాలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.“డీఎస్సీ-2025 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగాయి. అవసరమైతే అందుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో నిరూపించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం” అని బొగ్గుల దస్తగిరి, వడ్డే వెంకట్ తెలిపారు.కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత పారదర్శక విధానంలో పరీక్షలు నిర్వహించిందని వారు అన్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అనవసర ఆరోపణలు చేసి నిరుద్యోగ అభ్యర్థులను అయోమయానికి గురిచేయవద్దని విపక్షాలకు హితవు పలికారు.ఈ సమావేశంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 13కర్నూలుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 13 (రిపబ్లిక్ న్యూస్)**
ఆగస్టు 13వ తేదీ ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ నుంచి బళ్లారి చౌరస్తా మీదుగా పంచలింగాల సబ్‌జైలు వద్దకు చేరుకుని, జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కి అండగా.వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు భరోసాగా నిలవనున్నారు.ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు, ఓర్వకల్లు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి సమావేశమై జగనన్న పర్యటనను విజయవంతం చేసేందుకు దిశానిర్దేశం చేశారు.జగనన్నకు ఘన స్వాగతం పలికేందుకు, కార్యకర్తలకు అండగా నిలిచేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి అని కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లూరు,ఓర్వకల్లు మండల నాయకులు అనుబంధ విభాగాలలో వివిధ హోదాలలో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు

# విగ్రహాల ఏర్పాటుకు మంత్రి సానుకూలత

### జిల్లా అధ్యక్షుడు జశ్వంత్ వ్యాస్ -మంత్రి కొల్లు రవీంద్ర కు వినతి పత్రం అందజేత

**విజయవాడ/ అనంతపురం, ఆగస్టు 12,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా మహర్షి వేద వేసుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని మత్స్యకార సంక్షేమ సమితి అనంతపురం జిల్లా అధ్యక్షుడు జశ్వంత్ వ్యాస్ పేర్కొన్నారు. బుధవారం జస్వంత్ వ్యాస్, మిత్రులతో కలిసి విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

**అష్టాదశ పురాణాలను అందించిన జగద్గురువు**

ఈ సందర్భంగా పలు నగరాలు, మండలాల్లో మహర్షి వేదవ్యాసుడి విగ్రహాలను ఏర్పాటు చేయాలని, వ్యాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతోపాటు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ జశ్వంత్ వ్యాస్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయాలకు మహర్షి వేదవ్యాసుడు అందించిన సేవలు ఆయన వివరించారు.వేదాలను విభజించి, మహాభారతాన్ని, అష్టాదశ పురాణాలను అందించిన జగద్గురువు



వేదవ్యాసుడు అని అన్నారు.

**ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర**

ఈ సందర్భంగా అధ్యక్షుడు జస్వంత్ మాట్లాడుతూ మహాభారతం, భాగవతం వంటి మహోన్నత గ్రంథాలను ప్రపంచానికి అందించిన వేదవ్యాస మహర్షి భారతీయ ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని జశ్వంత్ వ్యాస్ పేర్కొన్నారు. వేద సంప్రదాయాల పరిరక్షణకు, భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసేందుకు వేదవ్యాసుడి విగ్రహాలను రాష్ట్రంలోని ముఖ్య నగరాలు, మండల కేంద్రాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.
అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే వ్యాస జయంతిని అధికారికంగా నిర్వహించి, ఆ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. దీనివల్ల యువతలో భారతీయ సంస్కృతి, వేద పరంపరపై అవగాహన పెంపొందుతుందని, మహర్షి వేదవ్యాసుడి సేవలు, సాహిత్య, ఆధ్యాత్మిక వారసత్వం తరతరాలకు చేరుతుందని తెలిపారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : మంత్రి కొల్లు**

జశ్వంత్ వ్యాస్ అందించిన వినతిపై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారని తెలిపారు. సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారని జశ్వంత్ వ్యాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మత్స్యకార సంక్షేమ సమితి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జశ్వంత్ వ్యాస్‌ను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను అనవసరంగా కేసుల్లో ఇరికిస్తే సహించేది లేదు

### ఇంతియాజ్ హత్య కేసులో రాజకీయ కక్షతో నిరపరాధులను వేధించొద్దు.. ఆధారాల ఆధారంగానే దర్యాప్తు చేయాలి: ఎస్వీ మోహన్ రెడ్డి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
వైఎస్ఆర్సీపీ వాస్తాద్ ఇమ్రాన్‌తో పాటు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను అనవసరంగా కేసుల్లో ఇరికించడం, వేధించడం మానుకోవాలని వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్వీ మోహన్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు.
ఇంతియాజ్ హత్య ఘటనతో సంబంధం లేని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేయడం సరికాదని ఆయన అన్నారు. ఈ ఘటనపై పోలీసులు వాస్తవాలను పూర్తిగా పరిశీలించి, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగానే దర్యాప్తు చేపట్టాలని సూచించారు.రాజకీయ ప్రయోజనాల కోసం నిరపరాధులపై కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తే వైఎస్ఆర్సీపీ చూస్తూ ఊరుకోదని ఎస్వీ మోహన్







రెడ్డి స్పష్టం చేశారు. చట్టాన్ని ప్రతి ఒక్కరికీ సమానంగా అమలు చేయాలని, ఇంతియాజ్ హత్య ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి అసలు వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.
వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను అనవసరంగా కేసుల్లో ఇరికించడం, వేధించడం తక్షణమే నిలిపివేయాలని ఆయన హెచ్చరించారు. నిరపరాధులపై చర్యలు తీసుకోకుండా, నిజమైన నిందితులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్వీ మోహన్ రెడ్డి కోరారు.

# పరామర్శల పేరుతో డ్రామాలు ఆపాలి..

### ముందుగా బాధిత దళిత కుటుంబాన్ని పరామర్శించాలి

### వైఎస్ జగన్‌పై కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్ర విమర్శలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్ర విమర్శలు చేశారు. జగన్‌కు ప్రజలపై నిజమైన బాధ్యత ఉంటే ముందుగా ఆలూరు నియోజకవర్గంలో దాడికి గురైన దళిత కుటుంబాన్ని, అలాగే యాదవ, వాల్మీకి బోయ వర్గాలకు చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షిని పరామర్శించాలని సూచించారు.
ఆదోనిలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఇప్పుడు పరామర్శల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం సరికాదన్నారు. ప్రజలపై నిజమైన ప్రేమ ఉంటే తమ పార్టీ నాయకులు, కార్యకర్తల చేతిలో దాడులకు గురైన బాధిత



కుటుంబాలను ముందుగా కలిసి వారికి అండగా నిలవాలని సూచించారు.

**దళితులపై దాడులకు బాధ్యులెవరు?**

ఆలూరు నియోజకవర్గంలో దళిత కుటుంబంపై దాడి జరిగితే బాధితుల పక్షాన నిలబడాల్సిన జగన్.. నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయకుండా తన పార్టీ నాయకులను సమర్థించడం దురదృష్టకరమని ఆది కృష్ణమ్మ అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బాధితులను పరామర్శించే ధైర్యం లేదా?**

రాజకీయ ప్రయోజనాల కోసం పర్యటనలు చేస్తున్న జగన్‌కు బాధిత దళితులు, యాదవులు, వాల్మీకి బోయ కుటుంబాల ఆవేదన కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలను తెలుసుకునే ధైర్యం ఎందుకు చేయడం లేదని నిలదీశారు.

**బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి**

దాడికి గురైన కుటుంబాలకు తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని గుడిసె ఆది కృష్ణమ్మ డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేయాలని సూచించారు.

**రాజకీయ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు**

తమ పార్టీ నేతల తప్పులను సమర్థించుకుంటూ కర్నూలు వేదికగా జగన్ చేస్తున్న రాజకీయాలను జిల్లా ప్రజలు, దళిత, బీసీ వర్గాల ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆమె అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ లబ్ధి కోసం పర్యటనలు చేస్తే ప్రజలు మరోసారి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ముందుగా బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి న్యాయం జరిగేలా చొరవ చూపిన తర్వాతే రాజకీయ విమర్శలు చేయాలని గుడిసె ఆది కృష్ణమ్మ హితవు పలికారు

# వైభవంగా చౌడేశ్వరి దేవి ఊరేగింపు

### మంగళ వాయిద్యాల నడుమ విగ్రహ ప్రదర్శన -భక్తిశ్రద్ధలతో పూజలు.. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

**శింగనమల సంక్షేమం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం పరిధిలోని తరిమెల గ్రామంలో చౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.



**భక్తులు తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి**

అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. డప్పుల వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన అమ్మవారి ఊరేగింపు ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా అమ్మవారి ఊరేగింపు కొనసాగుతుండగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మహిళలు సంప్రదాయబద్ధంగా హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు మార్గంలో పలువురు భక్తులు అమ్మవారికి పూలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌడేశ్వరి దేవి దర్శనం కోసం తరిమెల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

**గ్రామం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది**

ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు క్రమపద్ధతిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలు, భక్తులు సమష్టిగా వేడుకలను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఊరేగింపు సందర్భంగా డప్పుల మోతతో గ్రామ వీధులు మార్మోగాయి. అమ్మవారి నామస్మరణతో తరిమెల గ్రామం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.



వేడుకల్లో భాగంగా అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులతో పాటు గ్రామస్థులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. చౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజల, భక్తుల భాగస్వామ్యంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

# యువత సన్మార్గంలో నడవాలి

**గుత్తి, ఆగస్టు 12:( రిపబ్లిక్ న్యూస్)**

యువత చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణతో ముందుకు సాగాలని గుత్తి జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.శ్వేత సూచించారు. యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తని, మంచి నడవడికతో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు.

హైకోర్టు ఆదేశాల మేరకు, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం.శంకర్రావు ఆదేశాలతో బుధవారం గుత్తిలోని కస్తూరిబా జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.శ్వేత హాజరై విద్యార్థులకు యువత బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో యువతపై చెడు అలవాట్లు, వ్యసనాల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితంగా ఉంచుకుని, విలువైన సమయాన్ని విద్యాభ్యాసానికి కేటాయించాలని





సూచించారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలపై అతిగా సమయం వెచ్చించడం వల్ల విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో ఏర్పరుచుకున్న అలవాట్లు భవిష్యత్ జీవితంపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. విద్యను కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజాన్ని అర్థం చేసుకునేందుకు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని సూచించారు. విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి పనిచేయాలన్నారు.

యువత క్రమశిక్షణ, విద్య, మంచి నడవడికను అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని బి.శ్వేత పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపించే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరి పట్ల గౌరవభావంతో మెలగుతూ, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. యువతలో నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రుద్రాక్ష, వీ.సీ. గంగాధర్ కుమార్, ఎస్ఐ సురేష్, కోర్టు సిబ్బంది ఎస్.సాదిక్ వలీ, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన




**గుత్తి, ఆగస్టు 12: (రిపబ్లిక్ న్యూస్)**హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుత్తి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప తెలిపారు. హెచ్ఐవీపై అపోహలు వీడి, వ్యాధి నివారణ మార్గాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు, అనంతపురం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ సూచనల మేరకు హాండ్స్ గుత్తి ఆధ్వర్యంలో బుధవారం గుత్తి ప్రభుత్వ వైద్యశాల (సీహెచ్‌సీ)లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ.. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండు నెలలపాటు, ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, రిస్క్ ప్రాంతాల్లో ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామన్నారు.హెచ్ఐవీపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడంతోపాటు, వ్యాధి వ్యాప్తికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. అనుమానం ఉన్న వారు సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీటీసీ సిబ్బంది వెంకటేశులు, ఎల్‌టీ అమర్, టీబీ యూనిట్ సిబ్బంది మన్సూర్, ప్రోగ్రామ్ మేనేజర్ జి.రమేష్, ఎంఈఏ విష్ణు, ఏఎన్ఎం కవిత, ఓఆర్‌డబ్ల్యూలు రాధా, కృష్ణవేణి, షంషాద్, పీఈలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ద్వారా

# పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ.

### చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి.

**రైల్వేకోడూరు ఆగస్టు 12 రిపబ్లిక్ న్యూస్.**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తల్లికి వందనం అందని పేద విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారికి విద్యాసామాగ్రి ని జీవనజ్యోతి ఆనంద నిలయం నిత్య అన్నదానఆశ్రమం ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేసినట్లు ఓబులవారిపల్లి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామం లోని జీవనజ్యోతి ఆనంద నిలయం నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు,

రైల్వే కోడూరు మండలం కే బుడుగుంట పల్లి పంచాయతీ విద్యానగర్ వాస్తవ్యులు కీర్తిశేషులు పాలెం డేవిడ్ పాలెం సుశీలమ్మ 50వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి పేరు మీద సేవా ట్రస్ట్ ఏర్పాటుచేసి మొదటిసారిగా ఓబులవారిపల్లె మండలంలోని మారుమూల గ్రామం పాపిరెడ్డి పల్లి ప్రాంతాన్ని ఎన్నుకొని అక్కడి ప్రాథమిక పాఠశాలలో తల్లికి వందనం అందని విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారికి విద్యాసామాగ్రి కిట్లను కీర్తిశేషులు పాలెం డేవిడ్ పాలెం సుశీలమ్మల పేరు



మీద విద్యా సామాగ్రిని పేద విద్యార్థిని విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు, పాలెం డేవిడ్, సుశీలమ్మల సేవ ట్రస్ట్ అధినేతలు చైర్మన్,వైస్ చైర్మన్ ప్రభుత్వ ఉద్యోగులు పాలెం సుధాకర్,జ్యోతి దంపతులు, అలాగే ప్రధాన కార్యదర్శి పాలెం రాజు, ప్రసన్న కుమారి దంపతులు, గౌరవ అధ్యక్షులు వేదుక ప్రభాకర్, ప్రతి సంవత్సరం పాలెం డేవిడ్ పాలెం సుశీలమ్మ సేవా ట్రస్టు ద్వారా పాఠశాల పేద విద్యార్థులకుఅండగా నిలుస్తామని సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య



అన్నదాన ఆశ్రమం ఎన్జీవో ద్వారా పాలెం సేవా ట్రస్ట్ వారు అందజేస్తారని ఆశ్రమ చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి అన్నారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్య అవసరాల సామాగ్రిని అందించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు, ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగిపోగు పవిత్ర అవకాశం కల్పించినందుకు విద్యార్థుల ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,పాఠశాలలో పరిచయం చేసినందుకు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామికి పాలెం డేవిడ్ సుశీలమ్మ సేవా ట్రస్టు అధినేతలు పాలెం సుధాకర్ జ్యోతి దంపతులు పాలెం రాజు ప్రసన్న కుమారి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చిప్పగిరి లో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి సమావేశం



**చిప్పగిరి, ఆగస్టు, 12,( రిపబ్లిక్ న్యూస్)**



చిప్పగిరి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం మండల స్థాయి సమావేశం మండల కన్వీనర్ కొండ పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు, మండల కన్వీనర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను సేకరించి వెంటనే పరిష్కరించాలని, రాబోయే స్థానిక సంస్థల కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, క్లస్టర్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ మహేష్, మండల కో కన్వీనర్ తిమ్మప్ప, మాజీ ఎంపీటీసీలు సంజీవ రాయుడు, శివలింగ, ఏరూరు నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీ బెల్డోన వెంకటేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేష్ ,బిల్డోన సీనప్ప , గుమ్మనూరు అంపయ్య, కాజీపురం ఓబయ్య, యూనిట్ ఇంచార్జ్ రాఘవేంద్ర ,బటన్ హోల్ సురేష్ ,రామదుర్గం రామచంద్ర ,దుర్గయ్య, దేవేంద్ర, తిమ్మాపురం ఉమాపతి, గోపాల్, చిప్పగిరి జనార్ధన్ స్వామి, పోతురాజు రాముడు, దేగులపాడు డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం.. సంక్షేమం, అభివృద్ధి

**గుత్తి, ఆగస్టు 12: (రిపబ్లిక్ న్యూస్)**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గుత్తి మండలం తురకపల్లి గ్రామంలో బుధవారం 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మార్గదర్శకత్వంలో, గుత్తి, పామిడి మండలాల ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విజయ్ భారత్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. గ్రామంలోని ప్రజల సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలు, సూచనలను



అడిగి తెలుసుకున్నారు.

**ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ పథకాలపై ప్రచారం**

ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కార్యక్రమంలో విజయ్ భారత్‌రెడ్డి, దత్తాత్రేయ, బి.నాగిరెడ్డి, రామచంద్ర, జయపాల్‌రెడ్డి (స్టోర్ డీలర్), బోయ శంకర్ (బూత్ కన్వీనర్), ప్రసాద్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, నెమ్మాబాద్ హనుమంత్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, మహేష్‌కుమార్ (యానిమేటర్), లక్ష్మీనారాయణ (స్టోర్ డీలర్), నరేష్, రామకృష్ణ, ఆదిరెడ్డి, రమేష్, రాజు, శీనప్ప, నాగార్జున, జయరాముడు, సుంకన్నతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి ప్రోగ్రాంలో అంగన్వాడీలకు శిక్షణ తరగతులు.

### సిడిపిఓ రేణుక.

**రైల్వే కోడూరు ఆగస్టు 12 రిపబ్లిక్ న్యూస్.**




ఓబులవారిపల్లి మండలం ముక్కవారి పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి ప్రోగ్రాంలో భాగంగా ఎంఈఓలు శివరాం రెడ్డి, రెడ్డయ్య ల పర్యవేక్షణలో మూడు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం రెండవ రోజు శిక్షణ అంగన్వాడిలోని ఆర్ఎల్ఎం మరియు టిఎల్ ఎం లకు డిజిటల్ విద్యాలో పలు అంశాల్లో డిఆర్ఎం లు వి సోమేశ్వర్,మస్తాన్ బాబు, నిర్మల దేవి,శిక్షణ ఇవ్వడం సిడిపిఓ రేణుక అన్నారు, నూతన విద్యా విధానం ప్రకారం మొదటి 5 సంవత్సరాలను ఫౌండేషన్ స్టేజి గా తీసుకోవడం అనగా అంగన్వాడి సెంటర్లో మూడు సంవత్సరాలు, ప్రైమరీ స్కూల్లో ఒకటి రెండు తరగతులు ఫౌండేషన్ స్టేజ్ గా నిర్ణయించి ఈ స్టేజ్ పూర్తయ్యేసరికి విద్యార్థుల్లో భాష,గణితం లో సామర్థ్యం సాధించాలని నిపున్ భారత్ మిషన్ నిర్ణయించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన తరగతులను నిర్వహిస్తున్నట్టు ఆమె అన్నారు అంగన్వాడి టీచర్లకి జ్ఞాన జ్యోతి ప్రోగ్రాంలో భాగంగా మొదటివారంలో మూడు రోజులు శిక్షణ తరగతుల్లో భాగంగా రెండవ రోజు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఓబులవారిపల్లి పుల్లంపేట కోడూరు మండలాలకు చెందిన అంగన్వాడీలకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని ఆమె అన్నారు అనంతరం మరో దఫా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు,విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఫౌండేషన్ స్టేజ్ లోనే వారికి అందేలా కృషి చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శివరామిరెడ్డి, రెడ్డయ్య, మరియు వి.వి సోమేశ్వర్ డి ఆర్ పిఎల్ఓ, మరియు ఎస్ ఆర్ వి ఎం, డిఆర్ పి ఐసిడిఎస్, మరియు వై నిర్మలాదేవి డిఆర్పి ఐసిడిఎస్, బి మస్తాన్ బాబు,వెంకటరత్నమ్మ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఓర్వకల్ మండలంఅన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

### ప్రింటింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్

**ఓర్వకల్లు ప్రతినిధి ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**




ఓర్వకల్లు మండలం ఉపాధి హామీ కార్యాలయం వద్ద అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యల్ప వర్షపాతం నమోదయి వ్యవసాయ పనులు లేక గ్రామీణ పేదలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆగస్టు నెల మధ్యలో ఉన్నా ఇంతవరకు సరైన వర్షపాతం నమోదు కాలేదని దీనివల్ల రైతులు మరియు వ్యవసాయ కార్మికులు చేయడానికి పనులు లేక తినడానికి తిండి లేక అల్లాడిపోతున్నారని ఈ తరుణంలో పై అధికారులు అన్ని గ్రామాలలో పనులను ప్రారంభించాలని చెప్పినా స్థానికంగా ఉన్న మండల అధికారులు ఏమాత్రం స్పందించి గ్రామీణ పేదలకు ఉపాధి పనులు కల్పించడంలో తీవ్రంగా విఫలమయ్యారని విమర్శించారు ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి అన్ని గ్రామాలలో పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు వెంకటస్వామి రామస్వామి కృష్ణుడు హరికుమార్ మద్దిలేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## జోగిపేట చేనేత సంఘ అధ్యక్షుడు పడిగే సత్యం జన్మదిన వేడుకలు



**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 12**జోగిపేట చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పడిగే సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం చేనేత సహకార సంఘ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఇటీవల ఎన్నికైన నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సత్యనారాయణను పాలకవర్గ సభ్యులు చిట్యాల మధు, మెట్టు రమేష్, అనంత్ రాజ్ లు శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుని వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. "చేనేత కార్మికుల అభ్యున్నతికి, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఆయన నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవ్వాలి, కానీ గతంలో పనిచేసిన పాతవారిని మేనేజర్ గా కార్మికుల నిర్ణయాలతో తీసుకుందామనే ఏకపక్ష నిర్ణయ ఆలోచనలు ఉంటే అది సరైన పద్ధతి కాదని పాలకవర్గ సభ్యులు అందరితో తాను ముందుకెళ్లాలని వారు కోరారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కుల పెద్దలు, యువ నాయకులు పాల్గొన్నారు

## చిన్నారుల్లో అభ్యాసన సామర్థ్యం పెంపొందించాలి - ఎంఈఓ మోహన్ రెడ్డి



**బండి ఆత్మకూరు, ఆగస్టు 12,( రిపబ్లిక్ న్యూస్):** అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అభ్యసన సామర్థ్యం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొలి రోజు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాసులు ,గజేంద్ర శిక్షణనిచ్చారు. ఈ క్రమంలో ఎంఈఓ శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేసి అంగన్వాడి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందించే మెరుగైన సేవలు తల్లిదండ్రులకు వివరించి పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చిన చిన్నారులకు ప్రీస్కూల్ విద్య ఆటపాటల మధ్య ఉల్లాసభరితంగా సాగేలా అంగన్వాడి కార్యకర్తలు చూసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రూ.2.80 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**ఓర్వకల్లు నుంచి గుట్టపాడు మీదుగా యన్ కొంతలపాడు వరకు 7.1 కి.మీ. రహదారి**





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**
రూ.2.80 కోట్ల అంచనా వ్యయంతో ఓర్వకల్లు నుంచి గుట్టపాడు మీదుగా యన్ కొంతలపాడు వరకు 7.1 కిలోమీటర్ల మేర చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే , టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రహదారి నిర్మాణంతో ఓర్వకల్లు, గుట్టపాడు, కొంతలపాడు గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు టిడిపి మండల నాయకులు కుంతలపాడు టిడిపినాయకులు గుట్టపాడు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**- వ్యవసాయ శాస్త్రవేత్తలు**




**బండి ఆత్మకూరు ,ఆగస్టు 12 ,(రిపబ్లిక్ న్యూస్):** ఎల్ నీనో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. బుధవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఏఆర్ఎస్) శాస్త్రవేత్తలు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ రవి ప్రకాష్ రెడ్డి ,డాక్టర్ మోహన్ విష్ణువర్ధన్, డాక్టర్ అశోక్ కుమార్ లు స్థానిక మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో కలిసి మండలంలోని భోజనం, సోమయాజుల పల్లె గ్రామాల్లో పర్యటించి వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లోను ఎల్ ని నో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి నాట్లు వేయవద్దని సూచించారు. అందుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో తక్కువ కాలవ్యవధిలో పూర్తయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు విన్నవించారు. కొర్ర, కంది, ఆముదం, కొర్ర జొన్న, కంది వంటి అంతర మిశ్రమ పంటలను సాగు చేయడం వల్ల రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. అలాగే ఇప్పటికే సాగుచేసిన మొక్కజొన్న సోయాబీన్ వంటి తదితర పంటలు నీటి తేమ లేక బెట్టకు వచ్చిన పరిస్థితుల్లో 0.5 శాతం పొటాషియం నైట్రేట్ లేదా మూడు 19 ద్రావణాన్ని పిచికారి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో రైతులు పెట్ట పరిస్థితులను తట్టుకునే విధంగా తగిన నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పీఎండిఎస్ ఇట్లు పేరటైజేషన్ పద్ధతులపై రైతులకు వారు అవగాహన కల్పించారు. పంటల భీమా చేసుకునేందుకు ఆగస్టు 15 చివరి గడువు కావడంతో రైతులు తమ రుణబ్యాంకులు లేదా మీసేవ కేంద్రాల్లో వెంటనే పంటల బీమా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, ప్రియాంక, హుస్సేనమ్మ ,ఓంకారం దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ప్రకటనలతో భారీ మోసం?

**రూ.1.30 లక్షలు పెట్టుబడి పెట్టి పేమెంట్ల కోసం ఎదురుచూస్తున్న బాధితులు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో వచ్చిన ప్రకటనలను నమ్మి స్క్రబ్బర్స్ బిజినెస్‌లో పెట్టుబడులు పెట్టిన వందలాది మంది ప్రస్తుతం ఆందోళన చెందుతున్నారు. రూ.1.30 లక్షలు పెట్టుబడిగా చెల్లిస్తే నెలకు రూ.20 వేల చొప్పున రెండు పేమెంట్లు ఇస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారని బాధితురాలు నీలోఫర్ తెలిపారు.
పెట్టుబడికి గ్యారెంటీ బాండ్ ఇస్తామని, తమ డబ్బుకు పూర్తి భద్రత ఉంటుందని, అవసరమైన సమయంలో పెట్టుబడిని వెనక్కి తీసుకోవచ్చని నిర్వాహకులు నమ్మించారని బాధితులు పేర్కొన్నారు. వారి మాటలు నమ్మి కొందరు బంగారం తాకట్టు పెట్టి మరీ పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు.అయితే డబ్బులు చెల్లించి 15 రోజులు గడిచినా ఇప్పటివరకు ఒక్క పేమెంట్ కూడా అందలేదని బాధితులు వాపోయారు. కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక అరోరా నగర్‌లో ఉన్న కార్యాలయానికి వెళ్లగా తాళం వేసి కనిపించిందని, నిర్వాహకుల ఫోన్లు కూడా స్విచ్‌ఆఫ్‌లో ఉన్నాయని తెలిపారు.ఈ వ్యవహారంలో 400 మందికి పైగా బాధితులు ఉన్నారని వారు పేర్కొన్నారు. మూడు రోజులుగా పోలీసులను ఆశ్రయిస్తున్నప్పటికీ తమ ఫిర్యాదుపై స్పందన లేదని ఆరోపించారు. తమ పెట్టుబడులను తిరిగి ఇప్పించడంతో పాటు, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.బాధితుల ఆరోపణలపై సంబంధిత నిర్వాహకుల వివరణ తెలియాల్సి ఉంది.

# చుక్కల భూముల సమస్యకు పరిష్కారం

**70 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు**

**22ఏ నిషేధిత జాబితా నుంచి120 ఎకరాలు తొలగింపు**






**కల్లూరు ప్రతినిధి,ఆగస్టు 12,(రిపబ్లిక్ న్యూస్):** నిషేధిత జాబితా 22ఏ చుక్కల భూములు సమస్యలకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎంఎస్ నంబర్లు 444, 445 మార్గదర్శకాల మేరకు కర్నూలు జిల్లా కల్లూరు మండలం యాపర్లపాడు, వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి, రామళ్లకోట గ్రామాల పరిధిలోని చుక్కల భూముల సమస్యకు పరిష్కారం లభించింది.
ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి సహకారంతో అధికారులు చర్యలు చేపట్టి దాదాపు 120 ఎకరాల భూమిని 22ఏ(1) నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీంతో ఏళ్ల తరబడి భూములపై హక్కులు ఉన్నప్పటికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుమారు 70 మంది రైతు కుటుంబాలకు ఊరట లభించింది.సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం, ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేశారు. చుక్కల భూముల సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ భూములకు చట్టబద్ధమైన హక్కులు స్పష్టమై, సాగు, రుణాలు తదితర వ్యవసాయ అవసరాలకు వెసులుబాటు కలిగిందని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయులు, యాపర్లపాడు గ్రామ టీడీపీ నాయకులు రమణ, శివారెడ్డి, పుల్లగుమ్మి, రామళ్లకోట గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 18వ విద్యారంగ సమస్యల పరిష్కారానికి చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయండి

**యుఎస్ఎఫ్ఐ**




**నంద్యాల ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :**
విద్యారంగ సమస్యల పరిష్కారానికై సమరశీల పోరాటాలకు విద్యార్థిలోకం కదలి రావాలని ప్రజలు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి కోరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిలోకం సిద్ధం కావాలి అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో దేశంలోనే ఏపీ టాప్ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో విడుదల చేసిన యూడిఐఎస్ఈ ప్లస్ గణాంకాల ప్రకారం.. దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థలో ఒక విస్తుపోయే నిజం బయటకు వచ్చింది అన్నారు. సింగిల్ టీచర్ స్కూల్స్ దేశవ్యాప్తంగా 1,00,843 పాఠశాలలు కేవలం ఒకే ఒక్క టీచర్‌తో నడుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం దేశంలోనే అత్యధికంగా ఏపీలో 16,357 సింగిల్ టీచర్ స్కూల్స్ ఉన్నాయి. తర్వాతి స్థానాలు ఏపీ తర్వాత జార్ఖండ్, మహారాష్ట్ర వరుస స్థానాల్లో నిలిచాయి. దిన్ని బట్టి కూటమి ప్రభుత్వ విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 54 బీసి వసతి గృహాలను మూసివేయడం దారుణం ఉమ్మడి అన్నమయ్య జిల్లాలో 14 బీసీ సంక్షేమ వసతి గృహాలను మూసివేస్తుండడం తీవ్ర అన్యాయం అన్నారు. ముఖ్యంగా కోడూరు డివిజన్ పరిధిలో ఒక్క బీసీ వసతి బాలురు గృహం కూడా లేకపోవడం వల్ల పేద, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించి, మూసివేస్తున్న వసతి గృహాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్. పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు త్రాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్లు, దోమతెరలు, ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు. జయ సింహ రెడ్డి జిల్లా కార్యదర్శి సురేంద్ర నాయక్, దేవానంద్,తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్ రెడ్డి కర్నూలు పర్యటనకు ములాఖాత్‌కే అనుమతి

**బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు, ప్రజా సమావేశాలకు అనుమతి లేదు: ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 13న కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ములాఖాత్‌కు మాత్రమే అనుమతి ఉందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్పష్టం చేశారు. బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు, ప్రజా సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమికూడే కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఆలూరు ఎమ్మెల్యేను పరామర్శించేందుకు జగన్‌మోహన్ రెడ్డి కర్నూలుకు వస్తున్నారని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పోలీసులకు విన్నవించారని తెలిపారు. ఎంతమంది వస్తారనే దానిపై సరైన సమాచారం అందలేదన్నారు. ములాఖాత్, కాన్వాయ్‌కు మాత్రమే పోలీసు బందోబస్తు కోరడంతో అందుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు.కర్నూలు-ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో సుమారు 38 కిలోమీటర్ల దూరంలోని పంచలింగాల సమీపంలోని జైలుకు జగన్‌మోహన్ రెడ్డి చేరుకుంటారని ఎస్పీ తెలిపారు. ఈ మార్గంలో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు ఉన్నందున ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యటన నిర్వహించుకోవాలని సూచించారు. అవసరమైన వైద్య అత్యవసర సేవలను కూడా అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, పర్యటన మొత్తం పోలీసుల నిఘాలో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని వీడియో రికార్డింగ్ చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పోలీసుల అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమికూడే కార్యక్రమాలు నిర్వహించవద్దని కర్నూలు జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.
పర్యటన సందర్భంగా పోలీసు శాఖ విధించిన షరతులు లేదా చట్టబద్ధమైన నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్పష్టం చేశారు.
ఈ మీడియా సమావేశంలో కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లకు శాఖల సమన్వయం

**కాంట్రాక్టర్ల జీఎస్టీ నమోదు పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ పనులు కేటాయించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
జీఎస్టీ వసూళ్ల లక్ష్య సాధనకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని పెంచడంతో పాటు పన్ను వసూళ్లలో పారదర్శకతను మరింత పెంచాలని సూచించారు.
కలెక్టరేట్‌లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన జీఎస్టీ కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో జీఎస్టీ, రెవెన్యూ బకాయిల వసూళ్లకు అన్ని శాఖలు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. 'కొనుగోలు' పోర్టల్‌లో వేలం ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు.పన్ను పరిధిలోకి వచ్చే సంస్థలు, వాణిజ్య కార్యకలాపాల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ శాఖల పరిధిలో ప్రభుత్వ పనులు కేటాయించే ముందు సంబంధిత సంస్థలు, కాంట్రాక్టర్లకు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఉందా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా నిర్ధారించాలని స్పష్టం చేశారు. జీఎస్టీ వివరాలను ముందుగానే పరిశీలించి నిబంధనల ప్రకారమే పనులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
బకాయిలకు సంబంధించిన ఆస్తులను గుర్తించిన 24 గంటల్లో అవసరమైన ఫ్రీజింగ్ చర్యలు చేపట్టేలా శాఖల మధ్య సమన్వయం ఉండాలని కలెక్టర్ సూచించారు. పన్ను డిఫాల్టర్ల పాన్ నంబర్ల ఆధారంగా బ్యాంకు ఖాతాలను గుర్తించి ఫ్రీజ్ చేయాలని, అనంతరం లీడ్ బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఖాతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్‌ను ఆదేశించారు.సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, ఏపీఐఐసీ జెడ్‌ఎం మధుసూదన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డా. కామేశ్వర ప్రసాద్, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి బజారి, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, మైనింగ్ శాఖ డీడీ నాగిని, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన.. నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)**
పదో తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.
వెల్దుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న విద్యాబోధనపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా గణితంపై విద్యార్థుల అవగాహనను పరిశీలిస్తూ బోర్డుపై లెక్కలు రాయించి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. ఇటీవల పరీక్షల్లో వచ్చిన మార్కుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. పదో తరగతిలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు, పదవులు సాధిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమైన కలెక్టర్ విద్యాబోధనపై పలు సూచనలు చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. సాంబారు నాణ్యతగా లేకపోవడాన్ని గుర్తించిన ఆమె, విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం భోజనం నిర్వహిస్తున్న నిర్వాహకులను మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు, సర్వశిక్ష అభియాన్ ఏపీసీ లోకరాజు, ఆర్డీఓ సందీప్ కుమార్, వెల్దుర్తి తహసీల్దార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ శ్రీ గద్దే చిన్న మురళి మరణం పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ విశ్వబ్రాహ్మణ సంఘం సంతాపం




**రాయికల్ మండలం ఆగస్టు,12( రిపబ్లిక్ న్యూస్)**
శ్రీగద్దె చిన్న మురళి ఆగస్టు10 నాడు ఆరోగ్యం బాగోలేక చనిపోయారు.. అతడు సీనియర్ సభ్యుడు అయినందున విశ్వబ్రాహ్మణ సంఘం జగిత్యాల జిల్లా రాయికల్లో ఈరోజు సంఘ భవనంలో మురళి కి శ్రద్ధాంజలి ఘటించి ఒక్క నిమిషం మౌనం పాటించి సంతాప సభ ఏర్పాటు చేశారు.. సంఘం అధ్యక్షులు మానాల వెంకటి.. గౌరవ అధ్యక్షులు పిప్పోజి మహేందర్ బాబు, కొమ్ము రోజు వెంకట్ రాములు, మానాల శ్రీహరి. పలికి రవీందర్. కుంభోజి రవి. గట్టు పెల్లి నరేష్.. దొంతి మహేష్. సంకోజ అశోక్. వెల్ది లక్ష్మీనారాయణ. గాజ మురళి. అందె శంకర్. మానాల రాము. లింగమూర్తి.. నరహరి సంఘ సభ్యులు పాల్గొన్నారు...

# మహితాపూర్ లో వారసంత ప్రారంభించిన మాజీ జడ్పిటిసి గోపి మాదవి రాజ రెడ్డి




**రాయికల్ మండలం ఆగష్టు12( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం కోసం గ్రామంలో వారసంత ను మాజీ జడ్పిటిసి గోపి మాదవి రాజారెడ్డి వార్డు సభ్యులు బుస గంగా మల్లయ్య బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రతి బుధవారం రోజున వారసంత ఏర్పాట్లు చేసినట్లు మహితాపూర్ గ్రామ ప్రజలు నిత్యం నిత్యావసర సరుకుల కొరకు పక్కన ఉన్న రాయికల్ మరియు జగిత్యాల వెళ్లి వస్తున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం కోసం ఈరోజు సాయంత్రం వార సంత ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్కువా ధరల కు మన ముందర కు తెచ్చి అమ్ముకునే రైతుల వద్దకు వెళ్లి తాజాగా వస్తున్న నేపథ్యంలో ఈ కూరగాయలు కొనుగోలు చేయాలని రాయికల్ మాజీ జడ్పిటిసి గోపి మాధవి రాజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బుస గంగా మల్లయ్య, అనుమల్ల రమ సత్యనారాయణ, భూపెల్లి పరమేష్ తోగిటి నవీన్ నెమిళ్ల స్వామి రెడ్డి,మరియు మహితాపూర్ కొండాపూర్ మాజీ యంపిటిసి లు గోపి రాజారెడ్డి. గోపి రాజవ్వ నాయకులు అనుమల్ల సత్యనారాయణ, దాసరి గంగాధర్, బేతి రాధ, శ్రీనివాస్,నారాయణ రెడ్డి, భవానీ ,మ్యాకలరాజేశం.,తురగ నారాయణ,బండి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైతపూర్ దుమలరవి శవానికి దహన సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్తికాసాయం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ మండలం ఆగస్టు,12( రిపబ్లిక్ న్యూస్)**




అత్యంత నిరుపేద శవాన్ని స్వగ్రామానికి చేర్చడానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చొరవ.
జగిత్యాల జిల్లా రాయికల్ మండల మహితాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ కోరిక మేరకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళి 5వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.నిరుపేద అయిన దుమల రవి శవానికి మహితాపూర్ గ్రామ పంచాయతీ,కుల సంఘం ఆధ్వర్యం లో అంత్యక్రియలు ఏర్పాటు అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ వార్డు ను పరిశీలించిన ఎమ్మెల్యే.జగిత్యాల పాత బస్టాండ్ ఆసుపత్రి లో జ్వరం,దగ్గు,బీపీ,షుగర్,వాంతులు,విరేచనాలు,కీళ్ల నొప్పులు,బొక్కల సంబంధించి వైద్యులు అందుబాటులో ఉన్నారు.ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకోవాలి అన్నారు.త్వరలో ట్రామా సెంటర్ అందుబాటులోకి రానుందని అన్నారు.వెంట ఆర్.ఎం.పి విజయ్ రెడ్డి,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,కూతురు శేఖర్,ముతులపురం శేఖర్,గంగాధర్,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయ, సరఫరా, వినియోగదారులపై ప్రత్యేక నిఘ, గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి

## -రూరల్ సీఐ డి శ్రీనివాసులు.




**రైల్వే కోడూరు ఆగస్టు 12 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం, మంగంపేటలో బుధవారం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు మాట్లాడుతు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్. ఆదేశాల మేరకు మరియు రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో మరియు ఓబుళవారిపల్లి ఎస్ఐ, సుజన్ కుమార్ ఆధ్వర్యంలో మంగంపేటలో గంజాయి వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించా మన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక గంజాయి డిటెక్షన్ బస్సును మంగంపేటకు రప్పించి, అందులో అనుమానితుల నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించమని, మొత్తం 150 మందికి గంజాయి డిటెక్షన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని.అలాగే గంజాయి విక్రయ, సరఫరా, మరియు వినియోగదారులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టేందుకు సమాచారదారుల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నమన్నారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి వినియోగం, విక్రయం, సరఫరాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫూలే-సాహూ-అంబేడ్కర్ ల 108 సంవత్సరాల పోరాట కాలమే బహుజనుల బ్రతుకులు మార్చింది

## బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జి అడ్వకేట్ నిషాని రామచంద్రం




**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జీ ఆగస్టు 12**
ఫూలే-సాహూ-అంబేడ్కర్ ల 108 సంవత్సరాల పోరాట కాలమే బహుజనుల బ్రతుకులు మార్చింది అని బహుజన్ సమాజ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లంపెల్లి సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మహానీయుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం అక్కడి కార్యకర్తలతో మాట్లాడుతూ బ్రాహ్మనీయ వ్యవస్థ కుట్రల వలన నేటి బహుజనులు వేలాది సంవత్సరాలుగా బానిసత్వం లో అంటరాని తనం లో పశువుల కంటే హీనంగా పందుల కంటే నీచంగా బ్రతికిన కాలం లో మహాత్మా జ్యోతిబా పూలే, చత్రపతి సాహూ మహారాజ్ , బాబాసాహేబ్ అంబేద్కర్ లు సాగించిన సామాజిక పరివర్తనోద్యమం వలన మనుధర్మ శాస్త్రం వలన కోల్పోయిన హక్కులు అన్ని భారత రాజ్యాంగం ద్వార సంక్రమించినయే తప్ప ఏ పాలక వర్గాలు ఏ రాజకీయ పార్టీలు ఇచ్చినవి కావని అన్నారు. మహానీయుల త్యాగాల ఫలితమే భారత రాజ్యాంగం అని అన్నారు. బహుజనులు ఆత్మ గౌరవం తో జీవించడం ఇష్టం లేని మనువాద పాలక పార్టీ లు ఈ భారత రాజ్యాంగం ను రద్దు చేసి మనలను శాశ్వతంగా బానిసలను చేయాలని కుట్ర చేస్తున్నాయి అన్నారు. నేటికి బహుజన కులాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందక పోవడానికి కారణం ఈ దేశాన్ని పరిపాలించిన మనువాద పార్టీ లైన కాంగ్రెస్ బిజెపి లే అని అన్నారు. బిసి లకు నలబై మూడు ఏండ్ల పాటు విద్య ఉద్యోగ రంగాల్లో అవకాశాలు లేకుండా రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ బీజేపి కమ్యూనిస్టు పార్టీలు అడ్డుకున్నాయని విమర్శించారు. మహాత్మా పూలే , చత్రపతి సాహూ మహారాజ్ బాబాసాహేబ్ అంబేద్కర్ లు సాగించిన సామాజిక పరివర్తనోద్యమం ను ముందుకు నడిపి మహానీయుల ఆశయసాధనలో బహుజనుల కులాలకు రాజ్యాధికార రుచిని చూపించిన మహనీయుడు మాన్యవర్ కాన్షీరామ్ అని అన్నారు. మాన్యవర్ కాన్షీరామ్ గారి నాయకత్వంలో బహుజనుల అశాజ్యోతి బెహన్ కుమారి మాయావతి గారు తన సర్వస్వం త్యాగం చేసి మహానీయుల ఆశయ సాధన కోసం బహుజనుల రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్నారు . మనం అందరం మహానీయుల త్యాగాల స్ఫూర్తి తో త్యాగాలకు సిద్ద పడి బహుజన సమాజం ను రాజ్యాధికారం దిశగా చైతన్యవంతులను చేసి బహుజన రాజ్యం కోసం కృషి చేయాలని అన్నారు. అందుకోసం పార్టీ కమిటీలను పూర్తి చేయాలని అన్నారు . ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ చిర్ర శంకర్ , జిల్లా ఉపాధ్యక్షుడు అడ్వకేట్ బిరుదుల లక్ష్మన్ , ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఈసి మెంబర్ బోనగిరి లక్ష్మన్ దర్మపురి అసెంబ్లీ ఇంచార్జ్ నక్క గంగాధర్, జగిత్యాల అసెంబ్లీ ఇంచార్జ్ గంగాధర్ కోరుట్ల అసెంబ్లీ రాంపల్లి బాల్ రాజ్ , అద్యక్షులు వంతడుపుల మహాతేజ్ అజయ్ పార్టీ సీనియర్ నాయకులు నివాస్ ,తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న10.500 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై పి డి ఎస్ యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ధర్నా

## పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్




**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 12**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న10.500 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని 23 వేల ప్రభుత్వ స్కూల్లో మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్థానిక బస్టాండ్ నుండి దాదాపుగా 2000 మంది విద్యార్థులతో ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ఎత్తున ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించి ఎం ఆర్ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి కె. శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తామని చెప్పి విద్యను అభివృద్ధిలోకి తెస్తాం అని చెప్పి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఈ ముఖ్యమంత్రి విద్యను పూర్తిగా దూరం చేయాలన్న ఆలోచనలు పరిపాలన కొనసాగిస్తున్నారు అంతేకాకుండా పెండింగ్లో ఉన్న10.500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లో రాక విద్యార్థులు ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతారు వారిని విద్యకు దూరం చేయాలని చూడడం దుర్మార్గం ఏదైతే పాత పద్ధతిలో విద్యార్థులకు డబ్బులు ఇచ్చారు అదేవిధంగా కొనసాగించాలని అంతేకాకుండా రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాల మూసివేస్తే ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది కనుక ప్రభుత్వ పాఠశాల మూషివేతను నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సబ్జెక్టు సరిపడే టీచర్ను స్కావెంజర్ను భర్తీ చేయకుండా ఉన్న పాఠశాలలోనే ఎత్తివేస్తామనడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో కల్పించి విద్యార్థులకు తగిన రీతిలో ఏర్పాటు చేయాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ . జిల్లా కార్యవర్గ సభ్యులు. గోపాల్. సునీల్. మహేష్. కరణ్. సల్లు. వీరమని. ఐశ్వర్య. రేణుక. బాలాజీ. శశికాంత్. నాయకులు , తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ పరిసర ప్రాంతంలో ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహిస్తాం

## ఇంద్ర పార్క్ ధర్నాలో ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి (చోటు)




**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 12** (కవితక్క ఆటో యూనియన్) సలీం ఆటో యూనియన్ అధ్యక్షుల గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రూప్ సింగ్ గారు ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఎస్ కే దస్తగిరి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆటో సంక్షేమ,బోర్డు 12 వేల రూ.లు అంశాలను మర్చిపోయి ఇంకా ఆటో డ్రైవర్లను మోసం చేయాలని చూస్తుందని వాటిని తక్షణమే ఉపసంహరించుకొని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలని, అందుకోసమే నిరసనగా ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్త ఆటో బంధు నిర్వహిస్తున్నామని, దానికంటే ముందుగానే ఆటో యూనియన్లతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేయాలని మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తూరాం, బిక్షపతి, హాజీ భాయ్, రాజు నాయక్, జార్జ్, ఖాదర్,రఫీ, అఫ్సర్, ఇర్ఫాన్, సంతోష్, మోయిన్, లక్ష్మణ్, ఇస్మాయిల్, నయీమ్, రామస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఆసియా కప్పుకు అడుగు దూరంలో అవికారాయ్!

## అర్హత పొందేందుకు ఇండోర్ స్టేడియం కు పయనం.




**రైల్వే కోడూరు ఆగస్టు 12 రిపబ్లిక్ న్యూస్..**
చైనాలో త్వరలో జరగనున్న అండర్ 15 ఆసియా గేమ్స్ లో సాఫ్ట్ బాల్ ఆటలో ఆడేందుకు అర్హత పోటీలు ఈనెల ఆగస్టు 24, 25 తేదీలలో జరగనున్నయి, మధ్యప్రదేశ్లోని ఇండోర్ స్టేడియంలో అర్హత సాధించి,ఈ ఆసియా గేమ్స్ పోటీలలో అంతర్జాతీయ వేదికలపై భారతదేశం తరఫున ఆంధ్రప్రదేశ్ నుండి ప్రాతినిధ్యం వహించి ఆడేందుకు అడుగు దూరంలో అవికారాయ్ ఉందని ఆమె కోచ్, ఆమె తండ్రి బుధవారం తెలియజేశారు, అవికారాయ్ ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మారుమూల గ్రామం మంగంపేట గ్రామానికి చెందిన లావులూరి అవికారాయ్ తండ్రి చరణ్, ఆమె స్థానిక ఏపిఎండిసి పబ్లిక్ స్కూల్లో సెవెంత్ క్లాస్ చదువుతున్నదని స్కూల్ ఆటల పోటీల్లో ఆమె అత్యంత ప్రతిభ కనబరచడంతో ఆమెకు ఆటల పట్ల శ్రద్ధ ఆసక్తి పట్టుదల ను గమనించి ఆమెకు సాఫ్ట్ బాల్లో ప్రావీణ్యతను గమనించిన స్కూలు యాజమాన్యం ఆమె తండ్రి ఏపీఎండిసి ఉద్యోగి చరణ్,కోచ్ అబ్దుల్లా నేతృత్వంలో ప్రత్యేక శిక్షణ ఆమెకు ఇప్పించడం జరిగినది,తన ఆట తీరును మెరుగుపరుచుకుని మండల స్థాయి పోటీల నుండి నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి తన ప్రతిబ ద్వారా ఎదిగి రాష్ట్ర సాఫ్ట్ బాల్ సెలక్టర్ల దృష్టిలో పడడంతో ఆంధ్ర రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామ సుబ్బారెడ్డి సహకారంతో త్వరలో చైనాలో జరిగే అండర్ 15 ఆసియా గేమ్స్ లో పాల్గొనేందుకు అర్హత పోటీలు మధ్యప్రదేశ్లోని ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 25 26 తేదీల్లో జరిగే అర్హత పోటీలలో పాల్గొనేందుకు వెళ్తుందని ఆమె కోచ్చెన్నరాజుపాడు ప్రభుత్వ పాఠశాలలో పిటిగా పనిచేస్తున్న అబ్దుల్లా, ఏపీఎండిసి సంస్థలో పనిచేస్తున్న ఆమె తండ్రి చరన్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అవికా రాయ్ ఎదుగుదలకు సహకరించిన ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఏపీఎండిసి సీఈవో గోపీనాథ్ స్కూల్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ మా కుమార్తె ఇండోర్లో జరిగే పోటీలలో అర్హత సాధించి ఆసియా కప్పులో ఆడేందుకు మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు తోటి విద్యార్థులు అందరూ విషెస్ తెలియజేయాలని ఆ దేవుని ప్రార్థించాలని మీ అందరిని కోరుకుంటున్నానని ఆమె తండ్రి కోరారు.

# బిసి ఎస్సి ఎస్టీ ఐక్య వేదిక చైర్మెన్ గా దండుగుల అంజిరాజ్ ఎన్నిక



**మల్లాపూర్ ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాల హక్కుల సంక్షేమ సంఘం చైర్మన్ గా దండుగుల అంజిరాజ్, వైస్ చైర్మన్ గ పబ్బతి కిరణ్, క్యాసియర్ గ అరిసెల్ల మనోహార్ ను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఈ మేరకు ఐక్య వేధిక నిర్వహించిన సమావేశంలో ఐక్య వేదిక నాయకులు పాల్గొని అంజిరాజ్ పేరును ప్రతిపాదించగా, అందరూ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ దండుగుల అంజిరాజ్ గత కొంతకాలంగా వెనుకబడిన వర్గాల సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఐక్య వేదిక మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దండుగుల అంజిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిసి, ఎస్సి, ఎస్టీల సమస్యల పరిష్కారం మరియు హక్కుల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకుల సంపతి ఆశాలు, కడకుంట్ల సాయి, పోతుకంటి శ్రీనివాస్, బెజ్జరపు సుధర్శన్, నూతిపెల్లి మురళీ ,మైలారం అశోక్, మిర్యాల ప్రభుకర్ ,రాపర్తి నర్సయ్య బోడ సురేంధర్ బల్సాని శేఖర్ తదితిరులు పాల్గొన్నారు.

# తల్లి-బిడ్డల ఆరోగ్య భద్రతకు 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు

## 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల బ్యూరో, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్):** ప్రసవం అనంతరం తల్లి, నవజాత శిశువును సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నిర్వహించిన తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. అలాగే ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర ప్రచార రథాన్ని పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తల్లి-బిడ్డల ఆరోగ్య భద్రతకు 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. గర్భిణులకు గర్భధారణ ప్రారంభ దశ నుంచే అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రసవం అనంతరం తల్లి, శిశువుల ఆరోగ్య భద్రతకు అవసరమైన బేబీ కిట్, ఆర్థిక సహాయం అందించడంతో పాటు, తల్లి-బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. ఇందులో భాగంగానే 102 తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని మంత్రి అభినందించారు. ప్రజలు వైద్య సిబ్బందిపై ఎంతో విశ్వాసంతో ఆసుపత్రులకు వస్తున్నందున, ప్రతి ఒక్కరికి బాధ్యతాయుతంగా, మానవతా దృక్పథంతో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గతంతో పోలిస్తే నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య సదుపాయాలు గణనీయంగా మెరుగుపడ్డాయని తెలిపారు. నంద్యాల ప్రాంత అభివృద్ధిపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే సంకల్పంతో ఆసుపత్రి అభివృద్ధి, వైద్య మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తల్లి, బిడ్డల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎయిడ్స్ వంటి వ్యాధులపై సమాజంలో సరైన అవగాహన ఉండడం ఎంతో అవసరమని, 'ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర' రథం జిల్లాలోని అన్ని ప్రాంతాలకూ వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తుందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో తల్లి, నవజాత శిశువుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాన్పు అనంతరం తల్లి, శిశువులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ (102 వాహనాలు) సేవలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు మొత్తం 19 వాహనాలు కేటాయించగా, ప్రస్తుతం 11 వాహనాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిలో 8 వాహనాలను నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు, బనగానపల్లె, ఆళ్లగడ్డ, డోన్ ఆసుపత్రులకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన వాహనాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులకు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోజుకు సగటున 8 నుంచి 10 ప్రసవాలు, నెలకు సుమారు 300 ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రతిరోజూ సుమారు 1,400 నుంచి 1,500 మంది రోగులు ఓపీ సేవలు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు, వైద్యులు, సాంకేతిక సిబ్బంది అందుబాటును నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆసుపత్రిలోని అన్ని ఆపరేషన్ థియేటర్లను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు తక్షణమే మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో గతంలో ఉన్న నీటి సమస్యను సంప్ వ్యవస్థ ద్వారా పరిష్కరించి, అన్ని వార్డులకు నిరంతరాయంగా నీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. రోగులకు ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తోందని, గైనకాలజీ వార్డులోని రోగులకు హైప్రోటీన్ డైట్, ఇతర రోగులకు నాణ్యమైన సాధారణ ఆహారం అందిస్తున్నామని తెలిపారు. డైట్ నాణ్యత, సరఫరాపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన విభాగం, వైద్య సేవలపై స్పష్టమైన సమాచారం అందించేందుకు హెల్త్ డెస్క్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, అర్హులైన ప్రతి రోగిని ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద నమోదు చేసి, వారికి మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న నూతన మౌలిక వసతుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల కళారాధన నటుడు ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్

# నటించిన "పళ్ళ బురుసు" సినిమా

**ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ నంద్యాల వాసి,**

**కళారాధన నంద్యాల సాంస్కృతిక సంస్థ నిర్వాహక కార్యదర్శి**

**సినిమా ఆగస్టు 14న థియేటర్లలో విడుదల**

**సినిమా విజయవంతమై, ప్రసాద్ కు మంచి పేరు రావాలి**

**శుభాకాంక్షలు తెలిపిన కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ**





**నంద్యాల ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల వాసి, కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్వాహక కార్యదర్శి, ప్రముఖ రంగస్థల, టీవీ, సినీ నటులు, నంది,కళా రత్న,కందుకూరి రంగస్థల రాష్ట్ర స్థాయి పురస్కార గ్రహీత ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ ముఖ్యమైన పాత్రలో అన్నపూర్ణ స్టూడియోస్ తరపున అక్కినేని నాగార్జున నిర్మించిన "పళ్ళ బురుసు" సినిమా ఆగస్టు 14న థియేటర్లలో విడుదలవుతున్నది.

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ నటించారు. నాలుగు దశాబ్దాలుగా రంగస్థల నటుడు గా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రసాద్ రెండు సంవత్సరాలుగా టీవీ సీరియల్లలో, సినిమాలలో నటించడం ప్రారంభించారు.

తెలంగాణ ప్రాంత గ్రామీణ వాతావరణం లో, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో, హాస్యం, భావోద్వేగాలు కలిపి రూపొందించిన ఈ చిత్రం విజయవంతం కావాలని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు డాక్టర్ రవి కృష్ణ ఆకాంక్షిస్తూ, నంద్యాల వాసి నటించిన ఈ సినిమాను నంద్యాల ప్రజలు, కళాకారులు చూసి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ ను అభినందించాలని కోరారు.

నంద్యాలలో ఈ సినిమా గురువారం నుండి నిధి సినిమా థియేటర్లో మార్నింగ్ షో, మెట్నీ షో లు గా ప్రదర్శిస్తారని తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పీహెచ్సీ కేంద్రాలలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలి**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్):** పీహెచ్సీ కేంద్రాలలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలనీ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలో పిహెచ్సి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పీహెచ్సీ కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. పిహెచ్సి సెంటర్లో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన మందులు వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత, మౌలిక వసతులు, రోగి నిర్ధారణ పరీక్షలు, ఇతర అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచాలని సూచించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాల్లో సాధించిన పురోగతి లక్ష్యాల సాధన వెనుకబడిన సూచికలు మరియు క్షేత్రస్థాయి పనితీరును మెరుగుపరచాలన్నారు. ఖ్రూ× నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఆరోగ్య శాఖకు సంబంధించిన సూచికలు, లక్ష్యాలపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించి, వెనుకబడిన అంశాల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత వైద్యాధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హజ్ ఇన్ స్పెక్టర్ల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**నేటి నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ**

**కేంద్ర హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకోండి**

**మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి,ఆగస్టు12( రిపబ్లిక్ న్యూస్) :** లిపవిత్ర హజ్-2027 యాత్రకు సౌదీ అరేబియాలో హాజీలకు సేవలు అందించేందుకు రాష్ట్ర హజ్ ఇన్ స్పెక్టర్ల (ఎస్ హెచ్ ఐఎస్)ఎంపికకు దరఖాస్తులను హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ఆహ్వానించినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఎస్ హెచ్ ఐఎస్ లు గా పనిచేయడానికి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఈనెల 13వ తేదీ నుండి వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు స్వీకరణ ప్రారంభం అవుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణకు 27 వ తేదీని గడువుగా కేంద్ర హజ్ కమిటీ నిర్ణయించిందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షను సెప్టెంబర్ 6వ తేదీన హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ, వ్యక్తిత్వ పరీక్ష, వైద్య పరమైన దృఢత్వ పరీక్ష లను సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. స్టేట్ హజ్ ఇన్స్పెక్టర్లుగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ముస్లింలై ఉండాలని , గుర్తింపు పొందిన విద్యా సంస్థ నుంచి పట్టభద్రులుగా ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. దరఖాస్తు ప్రారంభ తేదీ నాటికి 50 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని,చెల్లుబాటు అయ్యే భారత అంతర్జాతీయ పాస్ పోర్టు, కంప్యూటర్ పరిజ్ఞానం, హజ్ ఆచారాలు,లాజిస్టిక్స్ పైన అవగాహన ఉండాలన్నారు. ఆంగ్ల భాష,ఉర్దూ, హిందీ లేదా స్థానిక భాషల్లో ప్రావీణ్యం ఉండాలని,అరబిక్ భాష తెలిసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు. ఎంపిక ప్రక్రియ లో కంప్యూటర్ పరీక్ష కు 170 మార్కులు, ఇంటర్వ్యూ/ వ్యక్తిత్వ పరీక్ష కు 30 మార్కులు, వైద్య ధ్రుడత్వ పరీక్ష ద్వారా ఎంపిక పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర హజ్ కమిటీలు,వక్ఫ్ బోర్డుల ఉద్యోగులకు 5 శాతం సీట్లు రిజర్వు చేయబడ్డాయని తెలిపారు. ఎంపికైన ఎస్.హెచ్.ఐ.ఎస్ లకు 03.04.2027 నుంచి 25.06.2027 వరకు రెండు నెలలపాటు సౌదీ అరేబియాలో విధులు ఉంటాయన్నారు. అక్కడికి ప్రయాణం,వసతి, అవసరమైన రవాణా సౌకర్యాలతో పాటు నిర్దేశించిన 3,100 సౌదీ అరేబియా రియాల్ ల స్థిర భత్యం అందించబడుతుందని మంత్రి తెలిపారు.

అర్హత కలిగిన అభ్యర్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్ సైట్ **https://hajcommittee.gov.in** ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించబడవని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనకు సంబంధించి

# పోలీసుల అనుమతులపై స్పష్టత

**ములాఖాత్ కోసం మాత్రమే అనుమతి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు, ప్రజా సమావేశాలకు అనుమతి లేదు**



**నంద్యాల క్రైం, ఆగష్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 13వ తేదీ గురువారం కర్నూలు జిల్లా పర్యటనకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అనుమతులపై స్పష్టత ఇచ్చారు. జైలులో ఉన్న వ్యక్తిని సంబంధిత జైలు అధికారుల నిబంధనల ప్రకారం ములాఖాత్ ద్వారా పరామర్శించి తిరిగి వెళ్లేందుకు మాత్రమే పోలీసు అనుమతి వర్తిస్తుంది. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి కర్నూలు జిల్లా జైలుకు ములాఖాత్ కు వెళ్ళేందుకు సంబంధిత అధికారుల నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేసిన తరుణంలో పోలీసు భద్రతా ఏర్పాట్లు కర్నూలు జిల్లా పోలీసులు కల్పిస్తారని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నంద్యాల జిల్లా నుండి కర్నూలుకు వెళ్ళి పోలీసుల అనుమతిలేని బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమికూడే కార్యకమాలలో పాల్గొని ఇబ్బంది పడకూడదని నంద్యాల జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తుంది. ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పోలీసు శాఖ విధించిన నిబంధనలను పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని కోరడమైనది. పర్యటన సందర్భంగా పోలీసు శాఖ విధించిన షరతులు లేదా చట్టబద్ధమైన నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, స్పష్టం చేశారు.

# రిపబ్లిక్ న్యూస్ కథనానికి

# స్పందించిన అధికారులు






**చిప్పగిరి, ఆగస్టు, 12,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు మంగళవారం చిప్పగిరి లో వెలగని వీధి దీపాలు శీర్షిక కథనానికి బుధవారం అధికారులు స్పందించారు, బస్టాండ్ ప్రాంతంలో వీధిలైట్లు ఏర్పాటు చేయించారు, రిపబ్లిక్ న్యూస్ లో వచ్చిన శీర్షిక కు స్పందించి, ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ పరిస్థితిని పరిశీలించి వీధిలైట్లు ఏర్పాటు చేయించారు, సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## చిప్పగిరి లో వెలగని వీధి దీపాలు

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**చిప్పగిరి, ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్ )**చిప్పగిరి మండల కేంద్రంలోని బస్టాండ్, ప్రధాన రహదారుల్లో పది రోజులుగా విద్యుత్ దీపాలు వెలగక చీకటి అలుముకుంది. రాత్రి వేళ బస్టాండ్‌తో పాటు ప్రధాన రహదారుల గుండా రాకపోకలు సాగించే స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు చీకట్లోనే నిల్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారుల్లోనూ విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ రహదారులు చీకటిమయంగా మారడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టి వెలుగులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com